విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 10, నవంబర్ 2024

# సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవాలి

**విశాలాంధ్ర-అనంతపురం:** ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం అమలులో అనంతపురం జిల్లాను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం అనంత పురం నగరంలోని జెఎన్టీయు రోడ్ లో ఉన్న ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన ప్రధానమంత్రి సూర్యఘర్ మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లి యోజన ఎంతో మంచి పథకం అని, దీని ద్వారా రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాఫ్ నిర్మించుకోండి. విద్యుత్ బిల్లు తగ్గించుకోవాలన్నారు. అనంతపురం జిల్లాలో వర్షపాతం, మేఘాలు తక్కువని,ఎండ విపరీతంగా ఉంటుందని, ఈ ప్రయోజనాన్నిఉపయోగించుకో వాలన్నారు. ఆగస్టు 6వ తేదీన జరిగిన కలెక్టర్స్ కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి పీఎం సూర్యఘర్ గురించి చెప్పారని, జిల్లాలో సూర్యరశ్మికిరణ శక్తిని, సోలార్ శక్తిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకం అమలులో రాష్ట్రంలోనే జిల్లాను మొట్టమొదటి స్థానంలో నిలపాలని, దేశంలో కూడా నెంబర్ వన్ స్థానంలో నిలబట్టేందుకు కృషి చేయాలన్నారు. అధికారులు, బ్యాంకర్లు, విద్యుత్తు వినియోగదారులు ఈ పథకం అమలులో ఎంత ముఖ్యమని, నగరంలో మూడు లక్షల జనాభా ఉంటే జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, 32 మండలాలలో అన్నిచోట్ల ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు. ప్రతి ఒక్కరి ఇళ్లలో సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవాలని, ఇందుకు ప్రతి ఒక్కరికి అవకాశం ఉందని, జిల్లాలో క్యాంపెయిన్ మోడ్ లో ఈ పథకాన్ని సంపూర్ణంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, ట్రాన్స్కో ఎస్ఈ వరప్రసాద్, ఈఈలు జేవి రమేష్, రాజశేఖర్, శేషాద్రి శేఖర్, ప్రసాద్, బ్యాంకర్లు, విద్యుత్, ట్రాన్స్కో అధికారులు, సిబ్బంది, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా ఆక్రమణాలు

**విశాలాంధ్ర - నార్పల :** ఇంటి స్థలాలు కోసం నిరుపేదలు లబ్ధిదారులు కార్యాలయం చుట్టూ తిరుగుతుంటే అక్రమార్కులు మాత్రం దర్జాగా నిర్మాణాలు చేస్తున్నారు. కూతలేరు బ్రిడ్జి వద్ద అక్రమ కట్టడాలు తొలగించకపోవడంతో పలు అనుమానాలు దారితీస్తున్నాయి. కూతలేరు బ్రిడ్జి నందు అక్రమ కట్టడాల సాగిస్తున్న ఆక్రమన దారులు తమను ఎవరు ఏమి చేయలేరని ధీమాతో ఏకంగా రెవెన్యూ, గ్రామ పంచాయితీ అధికారులకే సవాలు విసిరే స్థాయికి చేరుకు న్నారు. ప్రతీసారి ఫిర్యాదులు వచ్చినప్పుడల్లా అధికారులు అక్రమ నిర్మాణాలపై తూతూ మంత్రంగా విచారణ జరుపు తున్నారు. ఆ విచారణ నివేదిక ఏమైందో ఎవరికీ తెలియదు. చట్ట విరుద్ధంగా చేపడుతున్న అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని అక్రమ నిర్మాణలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహన

**విశాలాంధ్ర-యాడికి:** మండల పరిధిలోని వీరారెడ్డి పల్లె గ్రామంలో ప్రజలకు క్యాన్సర్ పై శని వారం అవగాహన కల్పి ంచి పరీక్షలు నిర్వహిం చినట్లు తాడిపత్రి మలేరి యా సబ్ యూనిట్ అధి కారి శ్రీనివా సులు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ డ్రై డే ఫ్రైడే లో భాగంగా వీరారెడ్డి పల్లి గ్రామంలో నివాసం ఉంటున్న ప్రజలకు మలేరియా పైన ,డెంగ్యూ పైన అవగాహన కల్పిస్తూ నీటి తొట్లలో ఉన్నటువంటి లార్వాలను గ్రహించి నీటితోట్లను శుభ్రపరచు కోవాల్సిందిగా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం యూని వర్సల్ ఇన్నోవేషన్ ప్రోగ్రాం తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో తాడపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు, ఏఎన్ఎమ్ జీనత్ ఎం ఎల్ హెచ్ పి భాగ్యలక్ష్మి, ఆశ కార్యకర్త శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు భూమి పూజ

**విశాలాంధ్ర-డి.హీరేహాళ్:** మండలంలోని హలికల్ ,మల్లి కేతి, కాదలూరు గ్రామంలో రాయదుర్గ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీసీ రోడ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సమావేశంలో కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో రోడ్లు మరమ్మత్తులు లేక చాలా అధ్వానంగా ఉన్నాయని, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత సీసీ రోడ్ మట్టి రోడ్ల మరమ్మత్తులో తదితర అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంత రెడ్డి, సీనియర్ నాయకుడు నాగలి రాజు, కాదలూరు మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆందోళన

**విశాలాంధ్ర-ఉరవకొండ:** ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు నాయుడు పేదలకు గ్రామాల్లో అయితే 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు, వాటి నిర్మాణానికి రూ.5 లక్షల వరకు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈనెల 18వ తేదీన సచివాలయాలు ముందు సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సీపీఐ ఉరవకొండ నియోజకవర్గం కార్యదర్శి జె.మల్లికార్జున,వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నారాయుడు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు గన్నే మల్లేష్,పురిడి తిప్పయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం

**విశాలాంధ్ర- ఆత్మకూరు :** ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామానికి చెందిన గొరిదిండ్ల పోతన్న అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడని సమాచారం రావడంతో శనివారం కాటన్ సెర్చ్ లో భాగంగా ఎస్సై లక్ష్మీనారాయణ, పోలీసు సిబ్బందితోపాటు అతని ఇంట్లో సోదాలు నిర్వహించగా అక్రమంగా ఉంచిన 40 మద్యం బాటిల్లు లభ్యమయ్యాయి.బాటిల్లను స్వాధీనంచేసుకొని అతనిపై కేసు నమోదు చేసుకున్నారు.

## ఆహుడా చైర్మన్ టీసీ వరుణ్‌కు అభినందన

**విశాలాంధ్ర - శింగనమల :** అనంతపురం,హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా జనసేన ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంతపురం అర్బన్ ఇంచార్జి టీసీ వరుణ్‌ని నియమించిన రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్‌కి జనసేన పార్టీ శింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేసు జనసేన యువ నాయకులు తోటరామమోహన్‌లు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ జనసేనలో కష్టపడి పనిచేసే వారికి స్థానం లభిస్తుందన్నారు. అధిష్టానం పెద్దలు గుర్తించి వారికి తగిన న్యాయం చేస్తారన్నారు.

## జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు

**విశాలాంధ్ర-బొమ్మనహల్:** బొమ్మనహాళ్ మండలం కో లగనహళ్లి గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు జోరుగా సాగింది. శనివారం కో లగనహళ్లి గ్రామంలో 100 పైగా సభ్యత్వ నమోదు చేపట్టారు. రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గ్రామంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉత్సాహంగా సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రభాకర్ నాయుడు,రమేష్ ,బోయ ప్రభాకర్, సిద్ధ లింగస్వామి, దేవగిరి వన్నూరు స్వామి, వినయ్ కుమార్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలను తగ్గించాలి

**విశాలాంధ్ర - అనంతపురం రూరల్ :** విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై భారం మోపడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు దాదా గాంధీ ఆధ్వర్యంలో అనంతపురంలోని టవర్ క్లాక్ సర్కిల్ వద్ద కాంగ్రెస్ పార్టీ మందు బాటిల్ బుడ్డీలను చూపిస్తూ ప్లకార్డులతో చేపట్టి నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి డీసీసీ జిల్లా అధ్యక్షుడు రాకెట్ల మధుసూధన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం నినాదాలు చేస్తూ ప్లకార్డులతో టవర్ క్లాక్ నుండి కాంగ్రెస్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు దాదా గాంధీ, డీసీసీ అధ్యక్షుడు రాకెట్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తామని చెప్పి వినాశనం చేస్తున్నారు. సూపర్ సిక్స్ పథకాలు అని కనీసం ఒక్క పథకం అయిన ప్రజలకు చేరిందా..? డబుల్ ఇంజన్ సర్కారు వల్ల ఉపయోగం ఏముంది, డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని అందరూ ఊహించాం. దేశంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వున్న మన రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. వెంటనే పెరిగిన విద్యుత్ చార్జీలను తగ్గించేలా చూడాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ చార్జీల బిల్లులు తగ్గించే వరకు ఉద్యమాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్,కాంగ్రెస్ నాయకులు శంకర్ యాదవ్, యం.యం.డి.ఇమామ్, రాంచరణ్ ,యూత్ కాంగ్రెస్‌నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# టీకాలతోనే ఆరోగ్యం
## అంతర్జాతీయ రోగనిరోధక దినోత్సవం

**విశాలాంధ్ర- అనంతపురం :** పసిపిల్లల నుండి చిన్నారుల వరకు వారికి వచ్చిన జబ్బులపై, ఇతర సమస్యలపై నిర్లక్ష్యం చేయకూడదని కిమ్స్ సవేరా డాక్టర్. ఏ.మహేష్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు సకాలంలో టీకాలు (వ్యాక్సిన్లు) వేయించడం ద్వారా కావాల్సిన వ్యాధి నిరోధక శక్తిని పొందగలుగుతారన్నారు. చిన్నపిల్లల్లో టీకాలు చాల కీలకమైన పాత్ర వహిస్తాయి అని తెలిపారు.రోగనిరోధక శక్తి పెంచడానికి ఈ టీకాలు చాలా ఉపయోగపడుతాయి అని పేర్కొన్నారు. స్థానికంగా ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల ఈ టీకాల మీద ప్రజల్లో అనేక అపోహలు ఉన్నాయన్నారు. టీకాలు వేయడం ద్వారా చిన్నపిల్లలు బలహీనపడతారన్నారు.వ్యాధులు వ్యాప్తి చెందుతాయనే అనుమానాలు ఉన్నాయన్నారు. టీకాలు వేయడం ద్వారా చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పోలియో, ఇతర అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉంటాయని ప్రజల్లో ఈ టీకాల గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం నవంబర్ 10వ తేదీన వరల్డ్ ఇమ్యునైజేషన్ డే ని నిర్వహిస్తారు. ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ప్రజలకు టీకాల మీద అవగాహన పెంచడానికి వివిధ కార్యక్రమాలు చేపడుతారు అని తెలిపారు.

ఈ సంవత్సరం "ప్రతిఒక్కరికి సాధ్యమే - టీకాలు అందరికీ అందాలి." అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ టీకాలు రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టడంలో సహాయప డతాయి అని పేర్కొన్నారు. పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయించి మనం వ్యాక్సిన్ తీసుకున్నప్పుడు, అది మనల్ని మాత్రమే కాకుండా మన చుట్టూ ఉన్న వ్యక్తులను కూడా రక్షిస్తుంది, ఎందుకంటే వ్యాధిని వ్యాప్తి చేయదన్నారు. ఈ టీకాల సహాయంతో అనేక ప్రాణాంతక అంటు వ్యాధుల ప్రాబల్యాన్ని, స్మాల్ పాక్స్‌ను తగ్గించగలిగాం. అంతేకాకుండా ఈ ప్రపంచం నుండి పోలియోను నిర్మూలించే అంచున ఉన్నామన్నారు. టీకాలు వేసుకునేలా ప్రజలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు . అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా చాలా వరకు వ్యాక్సిన్‌లను ఉచితంగా అందిస్తున్నారన్నారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**విశాలాంధ్ర-గుంతకల్లు:** ఏఐఎస్ఎఫ్ 49 వ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో నవంబర్ 27 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న తరుణంలో శనివారం గుంతకల్లు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు వినోద్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ విద్య ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కాషాయకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యా రంగంలో ఉన్న సమస్యలపై విజయనగరంలో జరుగుతున్న మహాసభలలో సుదీర్ఘంగా నాలుగు రోజులపాటు చర్చించి భవిష్యత్తు కార్యాచరణకు ఈ మహాసభలు వేదిక కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రోహిత్, పట్టణ కార్యవర్గ సభ్యులు సమీర్ ,లక్ష్మణ్, జూనియర్ కళాశాల మహిళా నాయకులు రెహానా, కరిష్మా,తదితరులు పాల్గొన్నారు.

## 20వేల ఉద్యోగాల కల్పనే నా లక్ష్యం

**విశాలాంధ్ర - కళ్యాణదుర్గం :** కళ్యాణదుర్గం నియోజకవర్గం లో 20వేల మందికి ఉద్యోగాల కల్పనే నా లక్ష్యం అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు. శనివారం డీఎస్సి కోచింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రకి కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు. టెట్‌కి ఎంపికైన అభ్యర్థులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత వెనుకబడినటువంటి ప్రాంతం కళ్యాణదుర్గం అని జిల్లా ఎమ్మెల్యేలు అందరం మంత్రి నారా లోకేష్‌ని కలిసి అనంత జిల్లాలో పోస్టులు ఎక్కువ పెంచే విధంగా చర్యలు చేపడుతామన్నారు. వైసీపీ అధినేత వైయస్ జగన్ సోషల్ మీడియా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేని సీట్లు ప్రజలు తీర్పునిచ్చారని అది గమనించాలన్నారు.జగన్ తప్పిదాల వల్లే నేడు ఏపీ తీవ్ర అన్యాయానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, రామ్మోహన్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ వైపి రమేష్, గోళ్ళ రమేష్ లు హాజరయ్యారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

**విశాలాంధ్ర - రాప్తాడు :** అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి జి.రమేష్ రెడ్డి సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం నియోజకవర్గంలోని రాప్తాడులోని 138 నుండి 146, అనంతపురం రూరల్ లోని 86 నుండి96 పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం - 2025 లో భాగంగా జనవరి 1వ తేదీ 2025 నాటికి 18 ఏళ్ళు నిండే యువత కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. మార్పులు సవరణకు, వెలువడిన ఓటరు జాబితాలో అభ్యంతరాల తెలిపేందుకు బూత్ లెవల్ ఆఫీసర్లను ఆయా పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంచారన్నారు. నూతన ఓటరుగా నమోదుకు ఫామ్-6, అభ్యంతరాల కోసం ఫారం - 7, సవరణలకు ఫారం - 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆయా దరఖాస్తు వివరాలను ప్రత్యేక రిజస్టర్లలో పొందుపరచాలన్నారు. తహశీల్దార్ పి.విజయ కుమారి, ఈడీటీ సువర్ణ,డీటీ చెన్నకేశవులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**విశాలాంధ్ర - కళ్యాణదుర్గం టౌన్ :** రైతులు,ప్రజలు,మహిళల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని గోళ్ళ గ్రామంలో సర్పంచ్ కవిత బుజ్జన్న, మండల కన్వీనర్ వెంకటేశులు,రమేష్ ఆధ్వర్యంలోనిర్వహించిన వాటర్ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై భూమి పూజ చేసి యంత్రాలతో పనులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ గ్రామానికి వాటర్షెడ్ రావడం గ్రామ ప్రజలకు, రైతులకు శుభపరిణామం అని వాటర్ షెడ్ ద్వారా భూగర్భ జలాల పెంపు, రైతులు కు అవసరమైన తార్పాళ్లు, స్ప్రేయర్లు, వివిధ రకాల పనిముట్లు అందుతాన్నారు. కాల పరిమితి తక్కువగా ఉన్నందున ఐదు నెలల లోపు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలఅన్నారు. ఇందు లో భాగంగానే మహిళా సంఘాల అభివృద్ధి కోసం 92 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని గ్రామంలోని అక్కా చెల్లెళ్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాటర్ షెడ్ విషయంలో గ్రామ సర్పంచ్ కవితా బుజ్జన్న ఆలు పెరగని పోరాటం చేసి సాధించుకున్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, పాపం పల్లి రామాంజనేయులు, మాజీ జెడ్పిటిసికొల్లప్ప,మండల పరిధిలోని ప్రజాప్రతితులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మెప్మా ఉద్యోగిని నియమించండి

**విశాలాంధ్ర - పామిడి :** రెండు నెలలు గడుస్తున్న టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఉద్యోగి లేనందున తీవ్ర ఇబ్బంది పడుతున్నామని పామిడి పట్టణం నందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో ఉన్న మహిళా సంఘాలు సభ్యులు శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పామిడి పట్టణంలొ గత 35 సంవత్సరాలు నుండి ఇప్పటివరకు 485 సంఘాలు ఏర్పాటు చేసుకున్నామని, 4,892 మంది సభ్యులు ఉన్నారన్నారు. సంఘంలో నుండి పొదుపు చేసుకున్న మొత్తంలో సంఘం సభ్యులు డబ్బులు డ్రా చెయ్యడానికి వెళ్ళగా టౌన్ మిషన్ కోఆర్డినేటర్ వారి సంతకం లేనిది బ్యాంకు వారు డబ్బులు డ్రా చేయడానికి అనుమతి లేదని కావున సంఘం సభ్యులు అత్యవసరంగా మెప్మా ఉద్యోగి కొరకు వెళ్లగా గత రెండు నెలలుగా ఇక్కడ ఏ అధికారులు లేరని చెప్పడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 28 తేదీన మెప్మా అధికారిబదిలీపై వేరే పట్టణానికి వెళ్ళారని, బదిలీ చేసిన తారీకు నుండి ఏ అధికారిని నియమించలేదు కాబట్టి మెప్మా అధికారి మా గురించి పట్టణంలో సంఘాల సభ్యులు వివరణ అడగ్గా మీకు డిఆర్డిఏ వెలుగులో వెళ్ళమన్నారని అక్కడికి వెళ్ళగా తిరిగి వెనక్కి పంపించారన్నారు. పై అధికారులు వెంటనే స్పందించి త్వరలోనే అధికారిని నియమించాలని మహిళా సంఘాలు కోరుతున్నారు లేకుంటే ధర్నాలు,రిలే నిరాహారదీక్షలాంటి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## రాయలసీమ ఇన్చార్జిగా గోపాల్

**విశాలాంధ్ర - ఉరవకొండ :** ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాయలసీమ జిల్లాల ఇన్చార్జిగా ఉరవకొండ మండలం నింబగల్లు గ్రామానికి చెందిన మీనుగా గోపాల్‌ను నియమిస్తూ ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ మామిడి సుదర్శన్ శనివారం నియామక పత్రాలని విడుదల చేశారు. ఈ సందర్భంగా నూతన ఇంచార్జ్ గోపాల్ విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకా రం ఎస్సీ వర్గీకరణ అమలకు ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీలను జిల్లా, అసెంబ్లీ,మండల గ్రామస్థాయిలో ఏర్పాటు చేయా లని రాష్ట్ర చైర్మన్ సూచించినట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాయలసీమ ఇన్చార్జిగా గోపాల్ ఎంపిక రావడం పట్ల పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు అభినందనలు తెలియజేశారు.

## జాతీయ న్యాయ సేవా దినోత్సవం

**విశాలాంధ్ర - గుత్తి :** కోర్టులో శనివారం గుత్తి మండల న్యాయ సేవా సమితి చైర్మన్, ఆరవ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి, గుత్తి సీనియర్ సివిల్ జడ్జ్ ఎం.కాశీ విశ్వనాథ చారి ఆధ్వర్యంలో గుత్తి ఆరవ అదనపు జిల్లా జడ్జి కోర్టు హాల్ లో "నేషనల్ లీగల్ సర్వీసెస్ డే" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గుత్తి ఆరవ అదనపు జిల్లా జడ్జి ఎం శ్రీహరి మాట్లాడుతూ న్యాయం పట్ల ప్రజలలో అవగాహన కల్పించి లోక అదాలత్ రాజీమార్గంగా వీలైనంత కేసులు పరిష్కరించు కోగలరని తెలియజేశారు. అలాగే డిసెంబర్ 14 వ తేదీన జరగబోయే నేషనల్ లోక్ అదాలత్ లో వీలైనన్ని పెద్ద మొత్తంలో కేసులు పరిష్కరించగలరని న్యాయవాదులను పోలీసు వారిని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆరవ అదనపు జిల్లా జడ్జి కోర్టు సూపరింటెంట్ నరసింహారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్సుకు ఎంపికైన జెఎన్టియు ఏ ఆచార్యులు

**విశాలాంధ్ర - జెఎన్టియు ఏ:** జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న ముగ్గురు ఆచార్యులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్సుకు ఎంపికయ్యారు.రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్, సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఆచార్య వైశాలి,సిఎస్ ఈ విభాగం,అనంతపురం జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.చెన్నారెడ్డి, కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో బి.దిలీప్ కుమార్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకోనున్నారు. ఎంపికైన ఆచార్యులను వీసీ ఆచార్య సుదర్శన్ రావు, ఓ ఎస్ డి ఆచార్య దేవన్న, రిజిస్ట్రార్ ఎస్ కృష్ణయ్య, డైరెక్టర్స్, అధ్యాపక బృందం, బోధ నేతర ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## నాటు సారా స్థావరాలపై దాడులు

**విశాలాంధ్ర-బెళుగుప్ప:** మండలం బుదివర్తి గ్రామ శివారులో గల కంప చెట్లలో అక్రమ నాటు సారాయి తయారు చేస్తున్నారని రాబడిన సమాచారం మేరకు బెళుగుప్ప ఎస్సై శివ సార్ సిబ్బందితో పాటు దాడి చేసి సుమారు సుమారు 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేయడం అయినది. దీనిని తయారు చేస్తున్న వారు గురించి చుట్టుప్రక్కల చూడగా ఎవరు కనబడలేదు. కేసు నమోదు చేసి ముద్దాయి ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నాము.

## మట్కా బీటర్ అరెస్ట్

**విశాలాంధ్ర-తాడిపత్రి:** మట్కా పీటర్ ను అరెస్ట్ చేసినట్లు రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రూరల్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్నెవారిపల్లి కాలని రామాలయం పక్కన శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో తాడిపత్రి టౌన్ భగత్ సింగ్ నగర్ కు చెందిన కదిరి సాని ప్రతాప్(45) తండ్రి రంగనాయకులు అనే వ్యక్తి భహిరంగ పదేశములో కింద కూర్చొని, డబ్బులు లెక్కపెట్టుకుంటూ, మట్కా చీట్టీలు, చార్ట్ చూచుకుంటూ ఉండగా అతనిని అదుపులోనికి తీసుకొని, అతని వద్ద నుండి 40వేల రూపాయల నగదు, 6 మట్కా చీటీలు, ఒక బాల్ పెన్నులను స్వాధీనపరుచుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ధరణి బాబు, కాటమయ్య పోలీసులు పాల్గొన్నారు.

## సొంతగూటికి ఎంపీటీసీ

**విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ :** మండల పరిధిలోని గోళ్ళ గ్రామానికి చెందిన ఎంపీటీసీ ఓబయ్య సొంత గూటికి చేరారు. శనివారం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో తెదేపా పార్టీ కండువా వేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఆకర్షితులై తిరిగి సొంతగూటికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామాల అభివృద్ధి, రాష్ట్ర ప్రజల మేలు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని చిన్న చిన్న సమస్యల వల్ల పార్టీ మారాల్సి వచ్చింది అన్నారు. తన వంతు సహాయంగా తెలుగుదేశం సురేంద్రబాబు ఆశీస్సులతో పార్టీకి పనిచేస్తానని వారు హామీ ఇచ్చారు.

## టీడీపీ సీనియర్ నాయకుడికి నివాళి

**విశాలాంధ్ర- బ్రహ్మసముద్రం:** మండల పరిధిలోని గుడిపల్లి గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు బోయ చిత్తప్ప అనారోగ్యంతో శనివారం మృతిచెందగా, మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పలకరించి భరోసా కల్పించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

# చేనేత సహకార సంఘాల ఎన్నికలు త్వరితగతిన ప్రభుత్వం చేపట్టాలి

**విశాలాంధ్ర-ధర్మవరం:** చేనేత సహకార సంఘాల ఎన్నికలు ప్రభుత్వం త్వరితగతిన చేపట్టాలని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహిస్తే నేతన్నలకు మేలు చేకూరే అవకాశం ఉందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఎన్నికలే నిర్వహించలేకపోవడం దారుణమన్నారు. కనీసం ఎన్డీఏ ప్రభుత్వమైనా ఎన్నికలను త్వరితగతిన జరిపి చేనేతల ను ఆదుకోవాలని తెలిపారు. ఎన్నికలు లేనందునే నేతన్నలకు నష్టం జరుగుతోందని వారు వాపోయారు. చేనేత కార్మికులందరికీ ఉపాధి కల్పించేలా కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపతకాన ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. 11 సంవత్సరాల తర్వాత నిర్వహణకు చర్యలు చేపట్టడం జరిగిందని డిసెంబర్ 4న ఎన్నికలు అంటూ షెడ్యూల్ను ప్రకటించి అనివార్య కారణాలతో మళ్ళీ వాయిదా ఎందుకు వేయడం జరిగిందని వారు ప్రశ్నించారు. ఈ ఎన్నికలు జరిగితే కార్మికులకు ఉచితంగా విద్యుత్ అందిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. అంతేకాకుండా చేనేత కార్మికులకు ఏడాదికి 24 వేల రూపాయల చొప్పున అందించాలని కూడా వారు మరోసారి గుర్తు చేశారు. చేనేత సహకార సంఘాల ఎన్నికల కోసం నేతన్నలు ఎదురు చూస్తున్నారని తెలిపారు.డిసెంబర్ 4న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారని. ఇందులో స్పష్టత ప్రభుత్వం వెంటనే తెలపాలని వారు కోరారు. కానీ చేనేత జౌళి శాఖ అధికారులు మాకు ఇంకనూ ఉత్తర్వులు అందలేదని మౌఖికంగా చెప్పామని తెలపడం ఎంతవరకు సమంజసమని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చేనేత సహకార సంఘాల ఎన్నికల షెడ్యూల్ తేదీని వెంటనే ప్రకటించి చేనేత పరిశ్రమలు చేనేత కార్మికులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# సోలార్ హబ్ స్థాపనకు స్థల పరిశీలన

**విశాలాంధ్ర-గుడిబండ:** మండలంలోని జమ్ములబండ సరిహద్దులో సిరికల్చర్ చాకి సెంటర్ పరిధిలో భూములను మడకశిర ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి,రాష్ట్ర టిడిపి కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, పెనుగొండ సబ్ కలెక్టర్ ఆనంద్ కుమార్, సోలార్ హబ్ పార్క్ ఇంజనీర్ శివశంకర్,గుడిబండ రెవెన్యూ అధికారులతో కలిసి సోలార్ హబ్ పార్క్ కు కావలసిన భూములను పరిశీలించారు. అనంతరం సింగేపల్లి గ్రామంలో శ్రీ శివచిత్రలింగేశ్వర స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం కార్యకర్తలు ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ క్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ మండలంలోని వ్యవసాయానికి అనుకూలంగా లేని భూములు సోలార్ హబ్ పార్క్ ఏర్పాటుకు ఎకరా భూమికి 31 వేల రూపాయలతో ప్రతి సంవత్సరం సోలార్ హబ్ పార్క్తో ఒప్పందం కుదుర్చుకుని మండలంలో ఉండే రైతులకు ఆదాయం వచ్చే విధంగా సోలార్ హబ్ పార్క్ సంస్థ ప్రతినిధులతోతో మాట్లాడి మడకశిర గుడిబండ మండలాలలో దాదాపు 12 వేల ఎకరాలతో సోలార్ హబ్ పార్క్ ఏర్పాటు చేయలనే ముఖ్య ఉద్దేశంతో ఉన్నామన్నారు. రైతులు సహకరించి మీ భూములు సోలార్ హబ్ ఏర్పాటుకు సహకరిస్తే ప్రతి సంవత్సరానికి 31 వేల రూపాయలను.సోలార్ హబ్ సంస్థ అందిస్తుందనిఅలాగే మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ సమస్య తగ్గించి లో వోల్టేజ్ లేకుండా చేయగలుగుతారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుండుమల గ్రామ పర్యటన సందర్భంగా నేను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దాక్టర్ శ్రీనివాస్ మూర్తిలు పలు అంశాలను తీసుకెళ్లామన్నారు. అందులో రెండు రిజర్వాయర్లను సీఎం దృష్టికి తీసుకెళితే రెండు రిజర్వాయర్లను ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి మంజూరు చేయడమైందని త్వరలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల అనంతరం టెండర్ల పిలిచి పనులు కూడా ప్రారంభిస్తామని వక్క మార్కెట్ ను ఇప్పటికే అధికారులతో భూమి పరిశీలన కూడా చేశామని అలాగే పుట్టపర్తి నుండి హిరియూర్ వరకు నేషనల్ హైవే సర్వే పనులు కూడా పూర్తయ్యాయని నాలుగు ఐదు నెలల్లో పనులు ప్రారంభిస్తామని అసెంబ్లీ సమావేశాల అనంతరం ప్రతి గ్రామంలోనూ సమావేశం ఏర్పాటు చేసి గ్రామాలలో మౌలిక సదుపాయాలు త్రాగునీరు,కరెంట్,రోడ్లు డ్రైనేజీ,ఇండ్లు ప్రజలకు కల్పించేందుకు అధికారులతో సమన్వయం చేసుకొని మౌలిక వసతులు కల్పించేందుకు వచ్చే నాలుగు సంవత్సరాలలో ప్రతి గ్రామంలోనూ సిమెంట్ రోడ్లు కల్పించేందుకు గ్రామంలోని సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామన్నారు.అనంతరం ప్రతి గ్రామంలోనూ ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తామని ఆయన భరోసా కల్పించారు. సింగేపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి నుండి దాదాపు 100 కుటుంబాలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా టిడిపి పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, మడకశిర ఆసుపత్రి కమిటీ చైర్మన్ డాక్టర్ కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ శ్రీనాథ్, క్లస్టర్ ఇంచార్జ్ లు లక్ష్మీనరసప్ప,భీమరాజు,షబ్బీర్,రామాంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో వేగం పెంచండి

**విశాలాంధ్ర-రామగిరి:** నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు టీడీపీ సభ్యత్వ నమోదులో వేగం పెంచాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. తన స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపురంలో గ్రామస్థులతో సభ్యత్వ నమోదును చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వ నమోదు చేయించుకోవడం వలన కలిగే ప్రయోజనాలను, ఇప్పటికే మనకు ఓటు వేసిన వారి వద్దకు వెళ్లి టీడీపీ చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించాలన్నారు. సభ్యత్వంతో రూ. 5లక్షల వరకు బీమా సౌకర్యం, ఎవరైనా అనుకోకుండా మరణిస్తే మట్టి ఖర్చులకు రూ.10వేలు, కుటుంబ పెద్దకు ఇబ్బంది కలిగితే వారి పిల్లల చదువులు, ఉద్యోగాల బాధ్యత ఎన్టీఆర్ ట్రస్టు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, కన్వీనర్ దాసరి సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతీ, తెలుగు యువత లింగా శ్రీధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు

**విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్ :** జనసేన ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడి ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతం కొరకు అహిర్నిశలు కష్టపడి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే టికెట్ రేస్‌లో ఉండి పొత్తులో భాగంగా టిడిపికి ఎమ్మెల్యే టికెట్ను వదులుకొని టిడిపి ఎమ్మెల్యే విజయం కొరకు కష్టపడిన ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టీసి వరుణ్, ఈరోజు హిందూపురం అనంతపురం అహుడ చైర్మన్గా ప్రకటించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గం చిలమత్తూర్ జనసేన పార్టీ తరపున మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్, జిల్లా కార్యదర్శి రమణ, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని ఆచూకీ లభ్యం

**విశాలాంధ్ర- ధర్మవరం:** పట్టణంలోని రైల్వేటేషన్కు దగ్గరగా డిఎల్ఆర్ కాలనీ సమీపంలో 2023 సంవత్సరం డిసెంబర్ 28వ తారీఖున ఒక మగ వ్యక్తి రైలు కింద పడి మృతి చెందడం జరిగింది. ఈ కేసును హిందూపురం జి ఆర్ పి పోలీసులు చేదించారు. ఈ సందర్భంగా హిందూపురం హెడ్ కానిస్టేబుల్ ఎర్రి స్వామి మాట్లాడుతూ చనిపోయిన రోజు మృతుని యొక్క వేలి ముద్రలుతీసి, వేలి ముద్రలో నిపుణులకు పంపగా నిన్నటి దినం అనగా నవంబర్ 8వ తేదీన వే మృతుని యొక్క వివరాలు అందినాయని తెలిపారు. మృతుడు బోయ ఆకుతోట నాగరాజు వయసు 38 సంవత్సరాలు అని,కళ్యాణదుర్గం మండలం పాల్వాయి గ్రామములో నివసిస్తున్నారని తెలిపారు. మృతుడు కళ్యాణ్ దుర్గం పోలీస్ స్టేషన్ లో 2008లో ముద్దాయిగా ఉన్నాడని, తదుపరి శిక్ష పడిన తర్వాత శిక్ష అనుభవించి జైలు నుండి రిలీజ్ కావడం జరిగిందన్నారు, అనంతరం ధర్మవరం చుట్టుపక్కల బేల్దారి పని చేసుకుంటూ జీవించేవాడని తెలిపారు. మృతుని తల్లి రామాంజనమ్మ తమ్ముడు రామ్ చంద్ర స్టేషన్లోకి రాగా ఫోటోలు వివరాలు చూపించడం జరిగిందని, తద్వారా మృతుని వివరాలు తెలిసాయని వారు తెలిపారు. చనిపోయిన వ్యక్తి తన కుమారుడిగా తల్లి గుర్తించిందని తెలిపారు.

## మహిళ గొలుసు అపహరణ

**విశాలాంధ్ర-ధర్మవరం:**పట్టణంలోని శారద నగర్‌లో గుర్తుతెలియని దొంగలు శాంతినగర్ కు చెందిన రాములమ్మ తన బిడ్డ ఇంటికి వెళుతుండగా ఇద్దరు వ్యక్తులు ముఖానికి మాస్కులు వేసుకొని వచ్చి తన మెడలో ఉన్న 3.50 తులాల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యారని బాధితురాలు వాపోయింది. ఈ సందర్భంగా టూటౌన్ పోలీసులకు వారు ఫిర్యాదు చేశారు. వన్ టౌన్, టూ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్, రెడ్డప్పలు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి బాధితురాలితో వివరాలను తెలుసుకొని చుట్టుపక్కల ప్రాంతాలలో గాలింపు చర్యలు వేగవంతం చేశారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని గాలింపు చర్యలను చేపట్టారు. కొన్ని నెలలుగా ధర్మవరంలో చైనీస్ మ్యాచింగ్ ఆగిపోగా, తిరిగి మొదలు కావడంతో పట్టణ మహిళలు భయంధారులకు గురవుతున్నారు. పోలీసులు ఇటువంటి వారిపై చర్యలు గైకొనాలని, మహిళలకు భద్రత కల్పించాలని కోరుతున్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**విశాలాంధ్ర - హిందూపురం :** హిందూపురం రూరల్ పరిధిలో పెద్దగుడంపల్లి శ్రీ ఉషోదయ పాఠశాలలో ఈనెల 8,9 తేదీలలో విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలను ఉషోదయ విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని, అదేవిధంగా చదువులో చదువుల పట్ల ఆసక్తి కనపరచడానికి ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ విద్యా సంస్థల ఏజీఎం రవీంద్రారెడ్డి, ప్రిన్సిపల్ శివరాం, పరిపాలన అధికారి అరుణకుమారి, లక్ష్మి , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం

**విశాలాంధ్ర - కదిరి :** వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి డెవలప్మెంట్ సొసైటీ నూతన కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ తాలూకా పరిధిలో అతి పెద్ద ఆసుపత్రి ఇదేనని అర్ధరాత్రి, అపరాత్రి వేళ అనారోగ్యంతో వచ్చే వారి పట్ల వైద్యులు ప్రేమ, ఆప్యాయతతో వైద్యం అందించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల మనోభావాల ఆకాంక్ష మేరకు పాలన సాగిస్తూ,విద్య, వైద్యం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు.ఆసుపత్రి అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.పొగాకు వాడకం వలన వచ్చే నష్టాలు, సమస్యలకు సభందించిన గోడ పత్రికలను ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎం. ఎస్ పార్థసారథి, ఆసుపత్రి సూపర్ డెంట్ డా.ఉస్సేన్, డా.శంకరయ్య, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్,కేశవ రెడ్డి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పేరూరు డ్యామ్‌కు నీరు తెప్పించడమే టీడీపీ ధ్యేయం

**విశాలాంధ్ర-రామగిరి :** మండల పరిధిలోని పేరూరు డ్యామ్ కు నీరు తెప్పించడమే తమ ధ్యేయమని టిడిపి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు శనివారం రామగిరి టిడిపి నాయకులు పేరూరు డ్యామ్ ను పరిశీలించారు. గత కొన్నేళ్ల తర్వాత డ్యాం నిండితే మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అత్యుత్సాహంతో తానే స్వయంగా నీళ్లు నింపినట్లు డబ్బా కొట్టుకోవడం హాస్యాస్పదమన్నారు. కనీసం అధికారులను కూడా సంప్రదించకుండా అవగాహన లేకుండా గేట్లు ఎత్తి విరగగొట్టి డ్యాములో నీటి చుక్క లేకుండా రైతులు ఉసురుపోసుకున్న ఘనుడు అన్నారు. వైసీపీ చేసిన తప్పుడు విధానాలకు నష్టపోయినది రైతులేనన్నారు. అయితే పేదల పాలిట పెన్నిధి పరిటాల సునీత చొరవ తీసుకొని సీఎం చంద్రబాబు నీటి పారుదల శాఖ జిల్లా అధికారులతో మాట్లాడి అక్కడ ఎంత నష్టం జరిగింది ఎంత ఖర్చవుతుంది అంచనా వేయించి రూ.1.20కోట్లు మంజూరు చేయించారన్నారు. వీటిని పరిశీలించడానికి నీటిపారుదల శాఖ జిల్లా అధికార, డిప్యూటీ ఇంజనీర్, ఏఈ గారు అధికారులను పంపించారన్నారు. కేవలం టిడిపి తోనే పేరూరు డ్యామ్ కు నీళ్లు తెప్పించే శక్తి ఉన్నదని అన్నారు. కార్యక్రమంలో సత్య సాయి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రంగయ్య, మండల కన్వీనర్ దాసరి సుధాకర్, తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్ నాయుడు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి డి.పోతన్న, నసనకోట ఎంపిటిసి శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.

# తపాలా సేవలను సద్వినియోగం చేసుకోండి

**విశాలాంధ్ర - అగళి :** గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు ఖాతాసేవలు అత్యుత్తమ మైనవని పోస్టల్ ఇన్స్పెక్టర్ జిలాన్ బాషా తెలిపారు. ఈ ఖాతా తెరవడంలో ప్రజలకు ఉపయోగపడే సదుపాయాలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం డబ్బులు నేరుగా ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు జమ చేయడం జరుగుతుందన్నారు.విద్యార్థులకు స్కాలర్షిప్ల రైతన్నలకు ప్రభుత్వం అందించే ప్రత్యేక సంక్షేమ పథకాల నుంచి వచ్చే డబ్బులు నేరుగా ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు ద్వారా త్వరగా అందుతాయన్నారు. భారత దేశంలో ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ఖాతాను ఎక్కడినుండినైనా ఖాతా తెరవచ్చు లావాదేవీలును జరుపుకోవచ్చున్నారు.ఈ అవకాశాన్ని ప్రత్యేక గ్రామీణ పట్టణ ప్రాంత ప్రజలు ఉద్యోగస్తులు రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఇన్స్పెక్టర్ జిలాన్ భాష తెలిపారు అలాగే కేవలం 749 రూపాయలకే 15 లక్షల ప్రమాద బీమా కూడా వర్తిస్తుంది ఈ బీమాకు 18 సంవత్స రాల నుండి 60 సంవత్సరాలు కు వయస్సు గల వారు అర్హులన్నారు. అలాగే చిన్న పిల్లలకు బాల ఆధార్ తపాల శాఖలో ఏర్పాటు చేశామని ఈ కేవైసీ మొదలగు అనేక సౌకర్యాలను తపాల శాఖ మీ ముందుకు తీసుకు వచ్చింది మీ ఇంటి వద్దకే పోస్ట్ ఆఫీస్ అనే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తపాల శాఖ అందిస్తున్నటువంటి అనేక సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఇన్స్పెక్టర్ జిలాన్ భాష తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ కార్యాలయం సిబ్బంది ఉమేష్ నాయక్, మెయిల్ వర్సెస్ నర్సింహప్ప, సపోర్స్ మాస్టర్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# దొంగతనం కేసును చేదించిన పోలీసులు

**విశాలాంధ్ర-ధర్మవరం:** ఈనెల 5వ తేదీన ధర్మవరం మండలం గొట్లూరు గ్రామం ఎస్సీ కాలనీలో నివాసముంటున్న సాకే ఓబులమ్మ ఇంట్లో బీగాన్ని పగలగొట్టి ఒక బంగారు నెక్లెస్, బంగారు గణేష్ డాలర్, బంగారు చైను, నాలుగు జతల కమ్మలు, అందులో రెండు జతల రాళ్ల కమ్మలు, రెండు జతల సాదా కమ్మలు, మూడు జతల బంగారు మాటీలు, మూడు రాళ్ల బంగారు ఉంగరాలు, ఒక చిన్న బంగారు ఉంగరం కలిపి 6.5 తులాల బంగారం నగలను దొంగలు దోచుకుని వెళ్లారు. ఈ కేసును చాలెంజ్గా తీసుకున్న రూరల్ పోలీసులు నాలుగు రోజుల్లోనే చేదించడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం ఫిర్యాది తన పెద్ద కూతురు పుష్పాంజలి కి ధర్మవరం టౌన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన చందమామ రవికిచ్చి వివాహం జరిపించడం జరిగిందని, పెళ్లయిన మూడు సంవత్సరాలు ఇద్దరు సంసారం చక్కగా కొనసాగిందని, అనంతరం ఇద్దరి మధ్య గొడవల కారణంగా విడిపోవడం జరిగిందన్నారు. అప్పటినుండి ఫిర్యాదు కూతురు పుట్టింట్లో ఉంటున్నదని ఫిర్యాదు అల్లుడు రవి చెడు వ్యసనాలు అలవాటు పడి, గత కొన్ని రోజుల క్రితం నుండి దొంగతనాలు చేద్దామని నిర్ణయించుకుని ఈనెల 5వ తేదీ రవి తన కూతురికి ఆరోగ్యం బాగాలేదని తెలిసి, చూడడానికి గొట్లూరు గ్రామానికి వచ్చాడు అని, ఫిర్యాది ఇంట్లోని వారు ఎవరు పనులమ్మితం వారు వెళ్లిపోగా ఫిర్యాదు ఒక్కటే ఇంట్లో ఉండి తను కూడా పనిమీద ఇంటి వాకిలికి బీగం వేసి వెళ్లిపోవడం జరిగిందన్నారు. ఇదే అదునుగా చేసుకొని మెల్లగా రవి ఇంటిబిగాన్ని పగలగొట్టి బీరువాలో ఉన్న పై తెలిపిన బంగారు ఆభరణాలు దొంగతనం చేయడం జరిగిందని, అటు తర్వాత పారిపోవడం జరిగిందని తెలిపారు. ఈనెల 8వ తేదీ సాయంత్రం నాలుగున్నర గంటలకు నాగలూరు గ్రామంలోని బస్టాప్ వద్ద ముద్దాయిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి దొంగలించిన సొమ్మును స్వాధీనం చేసుకొని, కోర్టుకు పంపడం జరిగిందని తెలిపారు. ముద్దాయి చందమామ రవి పట్టణములోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్నాడని తెలిపారు. ఈ కేసు విషయంలో ఎస్పీ రత్న ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీనివాసులు సిఐ ప్రభాకర్ను, ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బందిని అభినందించారు. ఈ కేసును నాలుగు రోజుల్లో చేదించడం పట్ల రూరల్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## బ్యాంకు ఖాతాలు తెరవడానికి 15 వరకు గడువు

**విశాలాంధ్ర-అమరాపురం:** నూతనంగా ఇండియా పోస్టల్ పేమెంట్ బ్యాంకు ఖాతాలు తెరవడానికి ఈనెల నవంబర్ 15 వరకు గడువు ఉన్నట్లు సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం హల్కూర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మధుసూదన్ ఓ ప్రకటనలో తెలిపారు. జాతీయ, ప్రాంతీయ బ్యాంకులతో సమానంగా ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు ద్వారా అర్హులైన వారికి ఆర్థిక సాధికారత ప్రభుత్వ సదుపాయాల్లో లబ్ధి పొందవచ్చు అన్నారు. సత్యసాయి జిల్లాలో 472 పోస్ట్ ఆఫీస్ లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని, హల్కూర్ పోస్ట్ మాస్టర్ మధుసూదన్ తెలిపారు. ఈనెల 15 వరకు హల్కూర్ పోస్ట్ ఆఫీస్ ఆవరణంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోస్ట్మాస్టర్ మధుసూదన్ తెలిపారు.

## త్రిలింగ దర్శనం కోసం ప్రత్యేక బస్సులు

**విశాలాంధ్ర-పెనుకొండ:** పెనుకొండ పట్టణం నుంచి శివ భక్తుల కోసం ఏపీఎస్ఆర్టీసీ వారు త్రిలింగ దర్శనం పుణ్యక్షేత్రముల కొరకు ఒకరోజు దర్శించుకొనుటకు వీలుగా భక్తుల కోరిక మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పెనుకొండ నుంచి బుగ్గ రామలింగేశ్వర స్వామి, యాగంటి మహానంది దేవాలయాలను ,దర్శించుకొనుటకు అవకాశం కల్పించినారు పై క్షేత్రములను దర్శించుకొనుటకు రానుపోను బస్సు చార్జీలు పెనుకొండ నుండి ఉదయం 6 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి తిరిగి వచ్చును చార్జీలు పెద్దలకు 790 రూపాయలు పిల్లలకు 400 రూపాయలు టికెట్ కొరకు మరియు ఇతర వివరముల కొరకు ఈ నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు ఫోన్ నెంబర్ 73 82862783 ,733 11 40 927, కార్తీకమాసంలో ప్రతి సోమవారము అవకాశం ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రామసుబ్బయ్య తెలిపారు.

## శ్రమదానం చేస్తున్న మాజీ సర్పంచ్ రాము

**విశాలాంధ్ర - హిందూపురం :** హిందూపురం రూరల్ పరిధిలోని కిరికెర గ్రామంలో కిరికిరా గేట్ నందు గల ఆంజనేయ స్వామి గుడి వెనకాల రోడ్డు ఇటీవల కురిసిన వర్షాల కారణంగా,రోడ్డుపై పిచ్చి మొక్కలు పెరిగాయి. ఆ వీధిలో గల వారు టిడిపి మాజీ సర్పంచ్ రాముకు మా ఇండ్లకు వెళ్ళుటకు దారి లేదని తెలపడంతో, టిడిపి మాజీ సర్పంచ్ రాము తానే స్వయంగాశనివారం శ్రమదానం ద్వారా ఆ రోడ్డుపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు.

మాజీ సర్పంచ్ రాము మాట్లాడుతూ, ఈ రోడ్డుపై ఉన్న పిచ్చి మొక్కలను పంచాయతీ సిబ్బంది ఏమాత్రం పట్టించుకోకపోవడంతో, నేనే స్వయంగా జెసిబి తో పిచ్చి మొక్కలు తొలగించి,శ్రమదానం చేయవలసి వచ్చిందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా పంచాయతీ సిబ్బంది మేల్కొని పంచాయతీలోని రోడ్లను చేయాలని తెలిపారు.

## విగ్రహ ప్రతిష్టను విజయవంతం చేద్దాం

**విశాలాంధ్ర-పెనుకొండ :** పెనుకొండ పట్టణము నందు శనివారం వడ్డెర సంఘం నాయకులు సమావేశమై సంఘం బలోపేతంకి కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని అలాగే ఆదివారం కదిరి పట్టణము నందు మొదటి తరం స్వతంత్ర సమరయోధుడు రేనాటి వీరుడు వడ్డే ఓబన్న విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం 10 వ తేదీ ఉదయం 10 గంటలకు కదిరి పట్టణంలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న వడ్డెర్లు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని ఉమ్మండి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల గోవిందరాజులు , సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శి వడ్డే నాగప్ప,యువ నాయకులు పల్లవరాజు, వడ్డే యల్లప్ప,పల్లపు మురళి పిలుపునిచ్చారు.

## క్రికెట్లో సత్తా చాటిన ధర్మవరం జట్టు

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని ఆర్డిటి నిర్వహిస్తున్న రూరల్ క్రికెట్ లీగ్‌లో క్రికెట్ రసవత్తంగా జరిగింది. అనంతరం క్రికెట్ కోచ్ రాజశేఖర్ మాట్లాడుతూ ఇందులో భాగంగా ధర్మవరంలో నార్పల అండర్-16 అమ్మాయిలు జట్టు, ధర్మవరం అండర్-16 అమ్మాయిలు జట్టు తలపడ్డ ఇందులో టాస్ గెలిచి, బ్యాటింగ్‌కు దిగిన నార్పల జట్టు 23.3 ఓవర్లలో 100/10 పరుగులు చేసిందన్నారు. ధర్మవరం జట్టులోని హస్మిత 5 వికెట్లు కాగా, తర్వత బ్యాటింగ్‌కి దిగిన ధర్మవరం జట్టు 9 ఓవర్లలో 102/1 పరుగులు చేసిందన్నారు. ధర్మవరం జట్టు లోని హస్మిత 56(31) పరుగులతో అజేయంగా నిలచి,ధర్మవరం జట్టు 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది అని కోచ్ రాజశేఖర్ తెలియజేసారు. అనంతరం విజేతలకు కోచ్ రాజశేఖర్ తో పాటు ఇతర క్రీడాకారులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం

**విశాలాంధ్ర-ధర్మవరం :** పేద ప్రజలకు కంటి వెలుగులు ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క లక్ష్యము అని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ కార్యదర్శి నాగభూషణ కోశాధికారి సుదర్శన్ గుప్తా ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు గోరకాటి పుల్లమ్మ ,కీర్తిశేషులు గోరకాటి పెద్దారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు కోడళ్ళు గోరకాటి ప్రమీదమ్మ గోరకాటి రఘునాథరెడ్డి వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ శిబిరంలో ఉదయం ఉచిత వైద్య చికిత్సలు, ఉచిత ఆపరేషన్, ఉచిత రవాణా సౌకర్యం, ఉచిత అద్దాల పంపిణీ ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి పేదవాడికి కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యం అని తెలిపారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఆదాయ అభివృద్ధికి కృషిచేసిన, ప్రతిభ ఘనపరిచిన ఆర్టీసీ ఉద్యోగులకు నగదు, ప్రశంసా పత్రాలను డిపో మేనేజర్ సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ ఉద్యోగుల అభినందన సభను వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్టోబర్-2024 లో ఉత్తమ ప్రతిభ ఘనపరిచిన కండక్టర్లు డ్రైవర్లు గ్యారేజ్ సిబ్బందికి తన చేతుల మీదుగా నగదు ప్రశంసా పత్రాలను అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. అనంతరం ప్రతిభ ఘనపరిచిన ఎనిమిది మంది ఆర్టీసీ ఉద్యోగులను అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో ఇరమ్మై,నరసింహులు,జివిఆర్ రెడ్డి,నాగరాజు, యన్ నరసింహులు ,పి.పోలేరప్ప,వి.ఆంజనేయులు,ఏ ఏ నారాయణ కలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు శ్రీరాములు,జిపి రెడ్డి, నాగ శేఖర్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన బీజేపీ నేతలు

**విశాలాంధ్ర - అగళి :** మడకశిర శాసనసభ్యులు టిటిడి బోర్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా బుల్లసముద్రం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా బిజెపి నాయకులు కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుతోపాటు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గం అభివృద్ధిల్లో పరుగులు పడుతుందని పేర్కొన్నారు. ఎం ఎస్ రాజు మడకశిర ఎమ్మెల్యేగా రావడం తాము చేసుకొన్నా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సి ఎల్ లెంకప్ప, బిజెపి, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ తహసీల్దార్‌ను సన్మానించిన టీడీపీ నేతలు

**విశాలాంధ్ర - రొళ్ల :** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన షేక్షావలి ని శనివారం మడకశిర నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి,ఫీల్డ్ అసిస్టెంట్ మూర్తి వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిదంగా అమరాపురం నుండి రొళ్ల మండలానికి బదిలీపై వచ్చిన మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన గిరియప్పను పూల మాల వేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

# రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి

**విశాలాంధ్ర - అనంతపురం రూరల్ :** ఏ ప్రభుత్వం ఉన్నా చట్ట ప్రకారం, రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి. కానీ,నేడు రాష్ట్రంలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే చాలు అక్రమ అరెస్టులు చేస్తున్నారు. వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెట్టి వేధిస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తీవ్ర పరిణామాలు ఉంటాయి" అని అనంతపురం జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అధికారిక ఖాతాల ద్వారా,టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలు వివిధ సామాజిక మాధ్యమాల్లో పెడుతున్న పోస్టులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం వైసీపీ నాయకులతో కలిసి అనంతపురం డీఎస్పీ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. టీడీపీ సోషల్ మీడియా అకౌంట్ల నుంచి పోస్ట్ చేసిన వివరాలను డీఎస్పీకి అనంత వివరించారు. ఆ తర్వాత మీడియాతో అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పరిపాలనలో వైఫల్యం చెందింది. వాటిని కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఇటీవల పిఠాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. హోం మంత్రి పనితీరును ప్రశ్నించారు. పరోక్షంగా సీఎం చంద్రబాబును విమర్శించారు. ఆ తర్వాత నుంచి పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు సోషల్ మీడియా యాక్టివిస్టులను అరెస్ట్ చేయడం ప్రారంభించారు. ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో చేతులెత్తేసింది. తెలుగుదేశం పార్టీ అధికారిక సోషల్ మీడియా అకౌంట్లలో అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారు. వైఎస్ జగన్, ఆయన సతీమణి, తల్లి విజయమ్మ మీద, మాజీ మంత్రులు, మహిళా నేతల మీద జుగుప్సాకరంగా చిత్రీకరించి పోస్టులు చేస్తున్నారు. వాటిని కట్టడి చేయడం చేతకాక వైసీపీని టార్గెట్ చేస్తున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని అన్నారు. లా అండర్ ఆర్డర్ గాడితప్పిందని ఉప ముఖ్యమంత్రి చెప్పారంటే రాష్ట్రంలో ఎలా పాలన సాగుతోందో అర్థమవుతోందని తెలిపారు. అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన ఐదు నెలల నుంచి కక్షసాధింపు చర్యలు కొనసాగిస్తున్నారన్నారు. ఏ కేసులో అయినా అరెస్ట్ చేసిన వాళ్లను 24 గంటల్లో కోర్టులో హాజరుపర్చాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వేదాంతం నాగరత్నమ్మ, అనంతపురం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్లు ఫయాజ్, నార్పల సత్యనారాయణరెడ్డి, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ వెన్నం శివారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్,కార్పొరేటర్లు ఇసాక్,రహం తుల్లా ,వైసీపీ నాయకులు రాధాకృష్ణ,అమర్‌నాథ్‌రెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

**విశాలాంధ్ర - ఉరవకొండ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే విద్యుత్ ఛార్జీలను పెంచడం దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సోనియా శీనా విమర్శించారు. విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ దశలో విద్యుత్ ఛార్జీలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై మరింత భారం మోపడం అన్యాయమన్నారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాల పేరుతో ఉచిత హామీలు ఇచ్చిన కూటమి నాయకులు విద్యుత్ ఛార్జీలను పెంచబోమని చెప్పారని, అందుకు భిన్నంగా ఇప్పుడు ధరలు పెంచాలన్న నిర్ణయం సరికాదన్నారు. రైతులకు ఖరీఫ్ పెట్టుబడులు రాక దీనావస్థలో ఉన్నారని, రైతులను ఆదుకోవాల్సిన సమయంలో తిరిగి భారాలు మోపడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ ఒత్తిళ్లకు తలవంచి కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికొదిలేసిందని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు పెంచి గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇస్తున్నామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు విరమించాలని, లేకుంటే మిగతా ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్బాస్, చంద్రశేఖర్, ముక్కన్నా, ఎర్రిస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో మాజీ విలేకరి మృతి

**విశాలాంధ్ర - పెనుకొండ :** ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఓ విశాలాంధ్ర మాజీ విలేఖరి మృతి చెందిన సంఘటన పెనుకొండ మండల పరిధిలో చోటుచేసుకుంది. పెనుకొండ ఎస్సై వెంకటేశ్వర్లు అందించిన వివరాల మేరకు... పెనుకొండ పట్టణానికి చెందిన విజయ్ కుమార్(35), నందికేశవరెడ్డి లు ద్విచక్ర వాహనం లో సోమందేపల్లి నుంచి పెనుకొండకు వస్తున్నారు. మార్గం మధ్యలో ఈశ్వర్ ఫ్యాక్టరీ సమీపంలో పంపు హౌస్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో విజయ్ కుమార్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. నంది కేశవరెడ్డి తీవ్ర గాయాలపాలయ్యాడు. క్షతగాత్రున్ని 108 వాహనంలో పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు విజయ్ కుమార్ గతంలో విశాలాంధ్ర దినపత్రిక విలేకరిగా పనిచేశారు. ప్రస్తుతం కంప్యూటర్లు రిపేరు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మృతునికి భార్య, పిల్లలున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందాలి

**విశాలాంధ్ర-ధర్మవరం:** నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కును పొందాలి అని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం రూరల్, అర్బన్, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. వీరితోపాటు ధర్మవరం ఇన్చార్జి ఎమ్మార్వో సురేష్ బాబు కూడా పోలింగ్ బూత్ ఓటరు నమోదు కేంద్రాలను పరిశీలించారు. తదుపరి పోలింగ్ ఓటు నమోదు కేంద్రాలలో అక్కడివారికి తగిన సూచనలు ఇచ్చి జాగ్రత్తగా ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలపడం జరిగిందన్నారు. మొత్తం నియోజకవర్గంలోని 295 పోలింగ్ బూత్ నమోదు కేంద్రాలలో 127 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఇందులో నియోజకవర్గ వ్యాప్తంగా ఫారం-6 కు60, ఫారం-7 కు 22, ఫారం-8 కు 45 వెరసి 127 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు.ఇందులో భాగంగానే నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో (ధర్మవరం రూరల్ తో కలిపి) ఫారం-6 కు 60, ఫారం-7 కు 22, ఫారం-8 కు 45 వెరసి 127 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఇన్చార్జి ఎమ్మార్వో సురేష్ బాబు, ఈడిటి ఈశ్వరయ్య, సీనియర్ అసిస్టెంట్ రాఘవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

### గర్భిణీ స్త్రీలకు అన్నదానం

**విశాలాంధ్ర-పెనుకొండ :** మండల పరిధిలోని గుటురు ప్రాథమి ఆరోగ్య కేంద్రం నందు ప్రతి శనివారం గర్భిణీ స్త్రీలు ఆరోగ్య పరీక్షల కోసం వివిధ గ్రామాల పరిధి నుంచి వచ్చే మహిళలకు 30 నెలల నుండి ప్రతివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ సహాయంతో మహిళలకు మంచి పౌష్టికాహారం అందించాలని ఉద్దేశంతో మంత్రి చొరవతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మాజీ సర్పంచ్ సూర్యనారాయణ తెలిపారు. ఆయనతో పాటుగా డాక్టర్లు, నర్సులు, ఆశా వర్కర్లు, ఆస్పత్రి సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అయ్యప్ప విగ్రహ ప్రతిష్టకు ఎంపీకి ఆహ్వానం

**విశాలాంధ్ర- పెనుకొండ :** పెనుకొండ పట్టణమునందు, హిందూపురం పార్లమెంటు సభ్యుల కార్యాలయంలో పార్లమెంటు సభ్యులు బి కే. పార్థసారథిని శనివారం మర్యాదపూర్వకంగా కలసిన సోమందేపల్లి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సేవా మండలి వారు ఎంపీ కి 14.11.2024వ తేదీన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలసిన ఎస్ఐ

**విశాలాంధ్ర - కనగానపల్లి :** కనగానపల్లి మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న మహమ్మద్ రిజ్వాన్ వెంకటాపురంలోని నివాసంలో శనివారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మండలంలో శాంతిభద్రతలకు పెద్దపీట వేయాలని ఎమ్మెల్యే సూచించారు.

### పాలపూజోత్సవంలో సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరా

**విశాలాంధ్ర - గుడిబండ :** గుడిబండ మండలంలోని సింగేపల్లి గ్రామంలో యాదవ కులస్తులు శ్రీ శివచిత్ర లింగేశ్వర స్వామి పాలపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడబ్ల్యుసి మెంబర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు భక్తిశ్రద్ధలతో భక్తి భావం ఏర్పరచుకొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని అలాగే దేశంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండి సకాలంలో వర్షాలు పడి పాడిపంటలు పొంగిపొర్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బూదిపల్లి నాగభూషణ్, మాజీ ఎంపీపీ ఎల్. కె.నరసింహప్ప,మాజీ ఎంపీటీసీ నరసయ్య,, మండలపల్లి చిక్కన్న, కృష్ణమూర్తి చంద్రశేఖర్, దుమానప్ప, రాజన్న,శివన్న,శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదవ కులస్తులు పాల్గొన్నారు.

### విద్యుత్ చార్జీలు తగ్గించాలని నిరసన

**విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్:** స్థానిక పట్టణంలోని గల విద్యుత్ సబ్ స్టేషన్ ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పెరిగిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, గత ప్రభుత్వంలో 6,073 కోట్లు భారం కాగా పెంచిన మళ్లీ ప్రజలపై 11,826 ఓట్ల భారాన్ని ప్రజలపై మోపడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు తనిఖీ

**విశాలాంధ్ర-ఆత్మకూరు :** డ్వామా ప్రాజెక్టు డైరెక్టరు సలీం భాషా ఆత్మకూరు మండలం బి.యాలేరు, సనప మదిగుబ్బ గ్రామాల పరిధిలో ఆకస్మికంగా పర్యటించి ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనుల ప్రగతిని తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ నందు ప్రారంభించిన పనులను తనిఖీ చేసారు. బి యాలేరులో జరుగుచున్న సిమెంట్ రోడ్డు పనిని పరీక్షించారు. సనప గ్రామంలో జరుగుతున్న సిసి డ్రైన్‌ల ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మదిగుబ్బ నందు పాఠశాలలో ఏర్పాటుచేసిన రూఫ్ లెవెల్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పరిశీలించి బాగున్నదని ఇదే పద్ధతిలో నిర్మిస్తే భూగర్భ నీటి పరిమాణం పెరుగుతుందని తెలిపారు. సనప నందు నిర్మాణంలో ఉన్న క్యాటిల్ షెడ్డు పరిశీలించారు పశువులు కలిగిన షెడ్ నిర్మించుకున్న రైతులందరూ కూడా గడ్డి పెంపకమునకు ప్రభుత్వం ఇచ్చే పథకాన్ని ఉపయోగించుకోవాలని అర్థ ఎకరా వరకు ఒక్కొక్క రైతుకు గడ్డిని పెంచుకునే అవకాశం ఉన్నదని రెండు సంవత్సరాల వరకు వాటిని సంరక్షించే అవకాశం ఉన్నదని తెలిపారు. బి యాలేరు చెరువు వద్ద జరుగుతున్న పని వద్ద హాజరును తనిఖీ చేశారు. మండలం నందు రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, సిమెంటు కాలువల పనులు జరుగుతున్నాయని, ఇతర పనులు కూడా రెండు కోట్ల 50 లక్ష రూపాయలు జరుగుతున్నాయని వీటిని డిసెంబర్లో గా తప్పక పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఎంపీడీవో జీ లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ కూడా వీటిని పూర్తి చేసి సంక్రాంతి లోగా ప్రారంభోత్సవాలు చేయాలని నిర్దేశించారనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ లక్ష్మీనరసింహ, పి ఆర్ ఇంజనీరు పార్థసారథి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఎన్ఆర్జిఎస్ ఏపీవో సుజాత, ఈసీ భాస్కర్, టిఏ గురు లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్లు రామాంజనేయులు, శివ ,రాజేంద్ర, ఇతర అధికారులు సతీష్, గురు తదితరులు పాల్గొన్నారు.

## గ్జినోవ్స్ టెక్నాలజీస్‌తో మిట్స్ ఒప్పందం

**విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ :** మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ ఇంటరాక్షన్ సెల్ ఆధ్వర్యంలో చెన్నైలోని గ్జినోవ్స్ టెక్నాలజీస్ తో అనుబంధ ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథం తెలిపారు. ఆ కంపెనీ యొక్క ప్రతినిధులు అబ్దుల్ రెహమాన్, బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్, బాలాజీ సంపత్, సీనియర్ ప్రాజెక్ట్ లీడ్, మణిగంధాన్, బిజినెస్ అనలిస్ట్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథంలు అనుబంధ ఒప్పంద పత్రాలను అందుకున్నారు. ఈ ఒప్పందంతో కంప్యూటర్ సైన్స్ రంగంలో గల నూతన టెక్నాలజీ అయిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్డే లెర్నింగ్, ఐఓటీ మొదలైన వాటిపై శిక్షణలు,హాండ్స్ ఆన్ ట్రైనింగ్‌లు నిర్వహిస్తారని, చిన్న చిన్న ప్రాజెక్ట్స్ తో విద్యార్థులకు ఈ నూతన టెక్నాలజీస్ పై అవగాహనా పెంచేందుకు ఈ అనుబంధ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన అన్నారు. ఐటీ పరిశ్రమంల లో ఈ నూతన టెక్నాలజీస్ పై పరిశోధనలు , విద్యార్థుల కు ఇంటర్వ్యూ లలో, పరిశ్రమలలో టెక్నాలజీ డెవలప్మెంట్ పై అవగాహన పెంచేందుకు ఇది ఒక మంచి అవకాశం అని సీనియర్ ప్రాజెక్ట్ లీడర్, బాలాజీ సంపత్ అన్నారు. ఈ టెక్నాలజీస్ లో ఇంటర్న్షిప్ లతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగుగా ఉన్నాయని ఆయన అన్నారు. సాఫ్ట్వేర్, హార్డ్ వేర్ రంగాలలో జరుగుతున్న మార్పులను విద్యార్థులు సకాలంలో తెలుసుకొని వాటిని నేర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగాధిపతి డాక్టర్ ఎస్ పద్మ , కో ఆర్డినేటర్స్ డాక్టర్ ఈ సంధ్య, శాయిజ్ అహమద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిత్య విద్యార్థిగా.. జేఎన్టీయూ అభ్యున్నతకు తోడ్పాటు

**విశాలాంధ్ర - జెఎన్టియు ఏ :** జేఎన్టీయూ అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి నిత్య విద్యార్థిగా నిరంతరం తోడ్పాటును అందిస్తానని సైంటిఫిక్ అడ్వైజర్, మినిస్ట్రీ అఫ్ డిఫెన్స్ (రక్షణ మంత్రికి శాస్త్రీయ మాజీ సలహాదారుడు డాక్టర్ జి.సతీష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం అనంతపురంలోని ఏపీపెడికాన్ 2024 సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం విశ్వవిద్యాలయం పరిపాలన భవనానికి రాగా ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శనరావు, ఓ ఎస్ డి వి సి ఆచార్య ఎన్. దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆహ్వానించి పుష్పగుచ్చ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.సతీష్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో పరిశోధన,ప్రాజక్టులకు, కాన్ఫరెన్స్‌లు, విద్యార్థుల ఉజ్వల ప్రగతికి నావంతు సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు.లేజర్స్, ఇమేజ్ ప్రాసెసింగ్, సైబర్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి అంశాలపై గెస్ట్ లెక్చర్‌ను ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సెక్రటరేట్ (డిఆర్‌డిఓ)తో సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం ఎల్లప్పుడూ ఉందని తెలిపారు. డాక్టర్ జి.సతీష్ రెడ్డి వర్సిటీ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య యస్.వి.సత్యనారాయణ, అల్యూమిని డైరెక్టర్ పి.సుజాత, ఆచార్య ఆర్.కిరణ్మయి, జి.వి.సుబ్బా రెడ్డి,సురేష్ బాబు, వైశాలి ఘోర్పడే, పి.ఆర్.భానుమూర్తి, జి.ప్రశాంతి, పద్మ సువర్ణ, బీ.ఈశ్వర్ రెడ్డి, ఏ.పీ.శివ కుమార్, కో ఆర్డనేటర్లు అరుణ మస్తానీ, కె.అరుణ ,ఎస్.శారద, కళాశాల ప్రిన్సిపాల్ పి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. వసుంధర పాల్గొన్నారు.

## రిటైర్డ్ జడ్జి కిష్టప్పకి సన్మానం

**విశాలాంధ్ర-పెనుకొండ :** బహుజన చైతన్యవేదిక ద్వారా ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు చేపడుతూ బహుజనుల సమస్యలు పరిష్కారానికి చట్టపరిధిలో పనిచేస్తూ పేద ప్రజలకు న్యాయం చేస్తున్న బహుజన చైతన్యవేదిక సేవా కార్యక్రమాలను అభినందిస్తున్నాను అని రిటైర్డ్ జిల్లా జడ్జి కిష్టప్ప తెలిపారు. రిటైర్డ్ జడ్జి కిష్టప్ప పెనుకొండ మండల పరిధిలోని గుట్టూరు గ్రామం కు హైకోర్టు న్యాయవాది బహుజన చైతన్యవేదిక అధ్యక్షులు శివరామకృష్ణ ఆహ్వానం మేరకు శివరామకృష్ణ నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా రిటైర్డ్ జడ్జి కిష్టప్ప ని బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ ఆధ్వర్యంలో బిసివి బృందం రిటైర్డ్ జడ్జి కిష్టప్పని సన్మానించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ జడ్జి కిష్టప్ప బహుజన చైతన్యవేదిక కు పలు సూచనలు చేశారు. బహుజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే విద్య చాలా ముఖ్యమని అందుకోసం బహుజనులను చైతన్యపరిచి వారి పిల్లలు ఉన్నత చదువులు చదివేందుకు కృషి చేయాలని తెలిపారు. విద్యతో సమాజంలో అసమానతలు తొలగుతాయని తెలిపారు. విద్యాభివృద్ధికి అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రభుత్వాల నుండి అందే సహాయాన్ని వారికి తెలియపరిచే కార్యక్రమాలను బహుజన చైతన్యవేదిక చేపట్టాలని సూచించారు. గ్రామాలలో బహుజనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి చట్ట పరిధిలో న్యాయం జరిగేందుకు కృషి చేయాలని అందుకోసం బహుజన చైతన్య వేదిక బృందం ఎనలేని కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ, మల్లికార్జున, వెంకటేశులు, రామాంజనేయులు, నరసింహులు, క్రిస్టఫర్ హను మంతు, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన అమ్మ వార్ల ఉత్సవం

**విశాలాంధ్ర - అగళి :** మండలంలోని దొక్కలపల్లి గ్రామం సమీపంలో అక్కాగార్ల దేవరపల్లి గ్రామం పోలి మేరలో వెలసిన 800 వందల సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన ఆనాటి రత్నగిరి పాలేగాళ్ల సామంతా పాలనకు సంబందించి శ్రీకృష్ణ దేవరాయలు తదితర రాజుల కాలం నాటి ఏడుగురు అమ్మవార్లు ముదు పమ్మ,చిక్కమ్మ,గ్యారమ్మ,మారక్క,కావలమ్మ, జీరిగాలమ్మ, రట్టాలమ్మ, మల్లమ్మ,సోదరా మావయ్య బొమ్మలింగేశ్వర,దేవాలయంలో నూతన విగ్రహాల పునఃప్రాణప్రతిష్టపన కార్యక్రమాల ఉత్సవాల్లో భాగంగా శనివారం వైభవంగా ఉత్స వాలు ప్రారంభమైన్నాయి.మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఉత్సవవిగ్రహాలకు ప్రత్యేక అలంకరణ, జలది, పూజ, హోమ, అన్నదానం , మహా మంగళరాతి తదితర కార్యక్రమాలను ఆలయ కమిటీ వారు,అర్చకులు,దొక్కలపల్లి గ్రామస్తులు నిర్వహించనున్నారు. కాగా నిత్యం పూజకు వచ్చే ఇంటి దైవంగా కొలిచే భక్తులు మాత్రం దేవాలయం విగ్రహల్లో కొత్తధనం చూడాలని విరాళాలు సేకరించి దేవాలయానికి రంగు, విద్యుత్ దీపాలు,అలాగే ప్రభుత్వం సీసీ నిర్మాణం, కాంపౌండ్ నిర్మాణం వంటి పనులు చేపట్టారు.నూతనంగా విగ్రహాలు చేయించారు. మేరకు ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించుకున్నారు.ప్రస్తుతం నేపథ్యంలో వేద పండితులచే పునఃప్రాణ ప్రతిష్టపన చేయడానికి ఉపక్రమించారు.

### వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

**విశాలాంధ్ర-ఉరవకొండ:** ఉరవకొండ మండలం పెన్నాహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాకే రమేష్ బాబు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### క్యాన్సర్ స్క్రీనింగ్ పై శిక్షణ

**విశాలాంధ్ర-ఉరవకొండ :** వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శనివారం వైద్య సిబ్బందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు సంయుక్తంగా గడపగడపకు వెళ్లి కుటుంబ సభ్యులకు, క్యాన్సర్ వ్యాధిఎలా వస్తుంది,వాటి లక్షణాలు పై పూర్తిగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. క్యాన్సర్ వ్యాధిని నిర్మూలించడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. వైద్య అధికారులు మరియు స్వచ్ఛంద కార్యకర్తలు, యువత చేయి చేయి కలిపి క్యాన్సర్ వ్యాధిని తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీలమ్మ, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తులసి అలంకరణలో ఆంజనేయుడు

**విశాలాంధ్ర - బొమ్మనహాల్ :** మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి వారికి కార్తీక మాసం రెండవ శనివారం తులసిలంకరణతో స్వామివారికి విశేష పూజలు జరిగాయి. ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు, సంతోష్ కుమార్ చార్యులు పూజలు జరిపించారు. వెకువజామున సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, నిర్మల్య విసర్జన, విష్ణు పారాయణం, అష్టోత్తర పూజలు నిర్వహించి విశేష పుష్పలంకరణ చేసి నైవేద్యం సమర్పించినా అనంతరం మహామంగళ హారతి ఇచ్చారు. వందలాది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### రాజేశ్వరి జన్మదినం సందర్భంగా అన్నదానం

**విశాలాంధ్ర - యాడికి :** మండల కేంద్రంలోని, కమలపాడు రోడ్డు ,రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో లక్ష్మీదేవి కుమారుడు వస్త్ర వ్యాపారం చేస్తున్న రమేష్ ,భార్య కల్పన కూతుళ్లు రాజేశ్వరి, భవ్య వీరి కుటుంబం వారి పెద్ద కుమార్తె రాజేశ్వరి జన్మదినం సందర్భంగా శనివారం అగాపే ఆశ్రమంలో ఉన్న వారికి భోజనాలు ఏర్పాటు చేసి ఆశ్రమంలో వాళ్లందరికీ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా ఆ బిడ్డకు శుభాకాంక్షలు తెలియజేసి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

### పప్పుశనగకు ఎండు తెగులు పరిశీలన

**విశాలాంధ్ర-యాడికి:** పంటల పరిశీలనలో భాగంగా నిట్టూరు కొత్తపల్లి గ్రామ రైతన్నలు సాగుచేసిన పప్పు శనగ పంటలను శనివారం మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం పంటకు ఎండు తెగులు సోకి పంట ఎండిపోతుందని గమనించారు. ఎండు తెగులు వ్యాప్తి చెందకుండా నివారణ కోసం ప్రోపీకొనసాల్ లేదా టూబికొనజోల్ లీటరు నీటిలో 2 మి.లీ కలుపుకుని పిచికారీ చేస్తే వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు అవకాశం ఉందని తెలిపారు. గ్రామ రైతులు అందరికీ ఎండు తెగులు నివారణ చర్యలపై మహబూబ్ బాషా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మహబూబ్ బాష,గ్రామ వ్యవసాయాధికారి రమేష్, రైతులు పాల్గొన్నారు.

### నాపై చేసిన ఆరోపణలు అవాస్తవం

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణములోని చెరువును ఆక్రమించారంటూ అధికారులపై ఒత్తిడి తెచ్చి నోటీసులు ఇప్పించి నాపై లేనిపోని ఆరోపణలు చేయడం పూర్తిగా అవాస్తవమని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు ఓ వీడియోలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందే నాపై కుట్ర పండడం జరిగిందని, ధర్మవరం మండల పరిధిలోని తుంపర్తి పొలంలో తన తమ్ముడి భార్య గాలి వసుమతి పేరుతో సర్వేనెంబర్ 904,905,908 లలో 25.38 ఎకరాలు పొలాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఆ పొలములో చీని ఒక్క తదితర పంటలను సాగు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా మా కుటుంబీకులకు చెందిన ఫామ్ హౌస్ పై అసత్య ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని వారు తెలిపారు. వాస్తవంగా 1932 కు ముందే పట్టాలు పొందిన ఒరిజినల్ రైతుల నుంచి కొనుగోలు చేసిన భూములు ఇవి అని, అయినా కూడా నిజాలు తెలుసుకోకుండా ఇష్టారాజ్యంగా తెలపడం మంచిది కాదని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులపై ఒత్తిడి తెచ్చి ఫామ్ హౌస్ చెరువు ఆక్రమణలో ఉందని నోటీసులు ఇవ్వాలంటూ చెప్పడం జరిగిందన్నారు.హైకోర్టు నోటీసులు కూడా రద్దు చేసిందని తెలిపారు. ఫామ్ హౌస్కు ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 43-2,43-2 ఏ,43-2 బి లో ఉన్న భూమిని చట్టం ప్రకారం నుంచి ఎన్ఓసీ తెచ్చుకుని అప్పటి కలెక్టర్ నాగలక్ష్మి ఆమోదంతో రేగులైజు చేసుకోవడం జరిగిందన్నారు. నాపై అనవసరంగా బురద చల్లడం ఇకనైనా మానుకోవాలని తెలిపారు.

### జాతీయ న్యాయ సేవ దినోత్సవం

**విశాలాంధ్ర - పెనుకొండ :** మండల పరిధిలోని వెంకటరెడ్డి పల్లి గ్రామము నందు జాతీయ న్యాయ సేవ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. వాసుదేవన్ చైర్మన్ మండల న్యాయ సేవాధికార సంస్థ పెనుకొండ, ముజీబ్ పసఫల సయ్యద్ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీనివాసులు ప్రెసిడెంట్ బార్ అసోసియేషన్ పెనుకొండ, ఆర్ నాగిరెడ్డి న్యాయవాది ముఖ్య అతిథులుగా వచ్చారు. వారు మాట్లాడుతూ ప్రతి పేదవానికి న్యాయం అందేలా ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటాం అని ప్రతి పేదవానికి న్యాయం జరిగేలా చూడాలని న్యాయ విజ్ఞాన సదస్సులను ఎన్నో కార్యక్రమాలను సుప్రీంకోర్టు ప్రవేశపెట్టిందని ప్రతి ఒక్కరము చట్టాల పట్ల, అవగాహన ఉండాలని అది మన జీవితానికి ఎంతో ఉపయోగపడుతుంది అని తెలిపారు.